# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

(16వ శాసనసభ ఏడవ సమావేశం)

2026వ సం॥ ఆగస్టు, 20వ తేది, గురువారం

వాగ్రూపమున అడుగబడు ప్రశ్నల జాబితా

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

**(SEVENTH SESSION OF 16TH LEGISLATIVE ASSEMBLY)**

## List of Questions for Oral Answers

**Thursday, the 20th of August, 2026**

**31.**

### ప్రైవేటు నెట్‌వర్క్ ఆసుపత్రులలో వైద్యసేవల నిలుపుదల

**1572 -** సర్వశ్రీ వై. బాలనాగి రెడ్డి, మత్స్యరాస విశ్వేశ్వర రాజు, బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి:- ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో డా.ఎన్టీఆర్ వైద్యసేవ (ఆరోగ్యశ్రీ) పథకం అమలు చేయబడుతున్నదా;

(ఆ) అయినచో, నెట్‌వర్క్ ఆసుపత్రులు డా.ఎన్టీఆర్ వైద్యసేవ మరియు ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఇహెచ్ఎస్) ద్వారా అందించే సేవలను నిలిపివేయడానికి గల కారణాలు ఏమి; ఆ వివరములు ఏమి?

**31.**

### DISCONTINUATION OF HEALTH SERVICES BY PRIVATE NETWORK HOSPITALS

**1572 -** Sarvasri Y. Balanagi Reddy, Matsyarasa Visweswara Raju, Buchepalli Siva Prasad Reddy:- will the MINISTER FOR HEALTH, MEDICAL & FAMILY WELFARE be pleased to state:

(a) whether the Dr.NTR Vaidya Seva (AarogyaSri) Scheme is being implemented in the State;

(b) if so, the reasons for discontinuation of services by the network Hospitals under the Dr.NTR Vaidya Seva Scheme and Employees Health Scheme (EHS); the details thereof?

**32.**

### గ్రామ పంచాయతీలలో నిధుల దుర్వినియోగం

**1666-** శ్రీ శ్రీరాం రాజగోపాల్ :- ఉప ముఖ్యమంత్రి (పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి) దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో వివిధ గ్రామ పంచాయతీలకు చెందిన 15వ ఆర్థిక సంఘం గ్రాంట్లను, సాధారణ నిధులను బోగస్ బిల్లులు సృష్టించి, దుర్వినియోగం చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఆ వివరములు ఏమి;

(ఇ) దుర్వినియోగమైన నిధులను రెవెన్యూ రికవరీ చట్టం కింద తిరిగి రాబట్టుటకు మరియు బాధ్యులైన వ్యక్తులపై ప్రభుత్వం తీనుకున్న చర్యలు ఏమి?

**32.**

### MISAPPROPRIATION OF FUNDS IN GRAM PANCHAYATS

**1666 -** Sri Sreeram Rajagopal :- will the DEPUTY CHIEF MINISTER (PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT) be pleased to state:

(a) whether it is a fact that the Grants of 15th Finance Commission and general Funds of various Gram Panchayats were misappropriated by creating bogus bills in the State;

(b) if so, the details thereof;

(c) the action taken by the Government to recover the misappropriated funds under the Revenue Recovery Act and against the persons responsible?

33.

## నిరుద్యోగ భృతి

**1721-** సర్వశ్రీ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, మత్స్యరాస విశ్వేశ్వర రాజు, తాటిపర్తి చంద్రశేఖర్:- రవాణా శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో, ఇప్పటివరకు గుర్తించిన నిరుద్యోగ యువత వివరములు ఏమి;

(ఆ) 2025-2026 మరియు 2026-2027 ఆర్థిక సంవత్సరాల్లో నిరుద్యోగ యువతకు ఏవైనా నిధులు ప్రభుత్వం మంజూరు చేసినదా; అయినచో, ఇప్పటివరకు మంజూరు చేసిన నిధుల పరిమాణం ఎంత;

(ఇ) లేనిచో, అందుకు గల కారణములు ఏమి; ఎప్పటిలోగా వారికి ఆర్థిక సాయాన్ని అందిస్తారు?

34.

## తిరుపతి గ్రామీణ మండలంలో గృహ నిర్మాణాల క్రమబద్ధీకరణ

**1629-** శ్రీ పుల్లివర్తి వెంకటమణి ప్రసాద్ (నాని):- రెవెన్యూ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) తిరుపతి గ్రామీణ మండలంలోని సాయినగర్, అవిలాల, శ్రీనివాసపురం, పద్మావతిపురం ప్రాంతాల్లోని గృహ నిర్మాణాలను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉన్నదా;

(ఆ) అయినచో, ఆ వివరములు ఏమి?

35.

## సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయం, భీమవరం

**1689-** శ్రీ పులపర్తి రామాంజనేయులు :- రహదారులు, భవనాల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) పశ్చిమ గోదావరి జిల్లా కేంద్రం భీమవరంలో సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయ నిర్మాణానికి ఏదైనా ప్రతిపాదన ఉన్నదా;

(ఆ) అయినచో, అది ఎప్పటిలోగా పూర్తవుతుంది?

36.

## అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ పథకం కింద నిధుల మంజూరు

**1542 -** శ్రీ అరిమిల్లి రాధాకృష్ణ:- వ్యవసాయ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) "అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్" పథకం ద్వారా మే, 2024 నుండి ఇప్పటివరకు రైతులకు జమచేసిన మొత్తం ఎంత;

33.

## UNEMPLOYMENT ALLOWANCE

**1721-** Sarvasri Buchepalli Siva Prasad Reddy, Matsyarasa Visweswara Raju, Tatiparthi Chandra Sekhar :- will the MINISTER FOR TRANSPORT be pleased to state:

(a) the details of unemployed youth identified so far in the State;

(b) whether the Government has sanctioned any funds for unemployed youth during the Financial Years, 2025-2026 and 2026-2027; if so, the quantum of funds sanctioned so far;

(c) if not, the reasons therefor; when will the financial assistance be provided to them?

34.

## REGULARIZATION OF CONSTRUCTION OF HOUSES IN TIRUPATI RURAL MANDAL

**1629-** Sri Pullivarthi Venkatamani Prasad (Nani) :- will the MINISTER FOR REVENUE be pleased to state:

(a) whether there is any proposal with the Government to regularize the construction of houses at Sainagar, Avilala, Srinivasapuram, Padmavathipuram in Tirupati rural mandal;

(b) if so, the details thereof?

35.

## INTEGRATED COLLECTORATE OFFICE COMPLEX, BHIMAVARAM

**1689 -** Sri Pulaparthi Ramanjaneyulu:- will the MINISTER FOR ROADS & BUILDINGS be pleased to state:

(a) whether there is any proposal to construct an Integrated Collectorate Office Complex at the headquarters, Bhimavaram of West Godavari district;

(b) if so, at what time it will be completed?

36.

## FUNDS GRANTED UNDER ANNADATA SUKHIBHAVA-PM KISAN SCHEME

**1542 -** Sri Arimilli Radhakrishna:- will the MINISTER FOR AGRICULTURE be pleased to state:

(a) the total amount deposited to farmers since May, 2024 to till date through Annadata Sukhibhava - PM KISAN Scheme;

(అ) లబ్ధిపొందిన రైతుల వివరములు; ముఖ్యంగా తణుకు నియోజకవర్గంలో;

(ఇ) రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం తమ వాటా ప్రకారం విడుదల చేసిన నిధుల వివరములు ఏమి;

(ఈ) పథకం అమలులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు మరియు పరిష్కార చర్యలు ఏమి;

(ఉ) రైతుల ఖాతాల్లో నిధులు జమకానియెడల సమస్యలను పరిష్కరించుటకు తీసుకున్న చర్యలు ఏమి?

**37.**

## తీరప్రాంతాలలో మౌలిక సదుపాయాలు

**1765-** శ్రీ సిహెచ్. వంశీకృష్ణ శ్రీనివాస్:- ఉప ముఖ్యమంత్రి (పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి) దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) విశాఖపట్నం నియోజకవర్గంలోని బీచ్‌రోడ్ వెంబడి మరియు తీరప్రాంతాల్లో ప్రజా సౌకర్యాలు, పర్యాటక మౌలిక సదుపాయాలు, తీర రక్షణ పనులకు సంబంధించి సిఆర్‌జెడ్ అనుమతులను త్వరితగతిన పొందేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమి;

(ఆ) కేంద్ర ప్రభుత్వానికి ఏవైనా ప్రతిపాదనలు పంపారా;

(ఇ) అయినచో, ఆ వివరాలు వాటి ప్రస్తుత స్థితి ఏమి?

**38.**

## భారత ఔద్యోగిక్ వికాస్ యోజన (భవ్య) కింద పారిశ్రామిక పార్కులు

**1677 -** శ్రీ పల్లా శ్రీనివాసరావు :- పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో భారత ఔద్యోగిక్ వికాస్ యోజన (భవ్య) క్రింద పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఈ పథకం క్రింద అభివృద్ధి చేస్తున్న పారిశ్రామిక పార్కుల సంఖ్య ఎంత;

(ఇ) అందుకోసం అనుసరిస్తున్న విధివిధానాలు ఏమి?

(b) the details of farmers benefited; particularly in Tanuku Constituency;

(c) the details of funds released as per share by the State Government and the Central Government;

(d) the issues faced by the farmers in the implementation of the scheme and the remedial measures thereof;

(e) the measures taken to resolve the problems, if funds are not deposited in farmers accounts?

**37.**

## INFRASTRUCTURE FACILITIES IN COASTAL AREAS

**1765** - Sri Ch. Vamsi Krishna Srinivas :- will the DEPUTY CHIEF MINISTER (PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT) be pleased to state:

(a) the steps being taken by the Government to expedite CRZ clearances for Public Amenities, Tourism infrastructure and protection works of coast along the Beach Road and Coastal areas of Visakhapatnam constituency;

(b) whether any proposals have been sent to the Central Government;

(c) if so, the details and the present status thereof?

**38.**

## INDUSTRIAL PARKS UNDER BHARAT AUDYOGIK VIKAS YOJANA (BHAVYA)

**1677** - Sri Palla Srinivasa Rao:- will the MINISTER FOR INDUSTRIES & COMMERCE be pleased to state:

(a) whether it is a fact that Industrial Parks are being developed in the State under the Bharat Audyogik Vikas Yojana (BHAVYA);

(b) if so, the number of industrial parks being developed under the scheme and

(c) the modalities adopted therefor?

39.

## ఎరువుల కోసం యాప్స్

**1734-** సర్వశ్రీ నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి, నడుకుదిటి ఈశ్వర రావు, డా. వాల్మీకి పార్థసారథి:- వ్యవసాయ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) రైతులు ఎరువుల సరఫరాలో అనిశ్చితిని ఎదుర్కొంటున్న విషయం ప్రభుత్వం గుర్తించిందా;

(ఆ) కొత్తగా ప్రవేశపెట్టిన యాప్స్ కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని కూడా ప్రభుత్వం గుర్తించిందా;

(ఇ) అయినచో, వారి సమస్యలను పరిష్కరించేందుకు తీసుకుంటున్న చర్యలు ఏమి?

40.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల కోసం సొంత భవనములు

**1580-** సర్వశ్రీ కె. మురళీ మోహన్, ఏలూరి సాంబశివరావు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి:- ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు (పీహెచ్‌సీలు) సొంత భవనాలు లేని విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న పీహెచ్‌సీల వివరాలు ఏమి;

(ఇ) కొన్ని పీహెచ్‌సీ భవనాలు శిథిలావస్థలో ఉన్న విషయం వాస్తవమేనా; వాటి పునర్నిర్మాణం కోసం మరియు అన్ని పీహెచ్‌సీలకు సొంత భవనాలు సమకూర్చేందుకు తీసుకుంటున్న చర్యలు ఏమి?

అమరావతి
18.08.2026

ప్రసన్న కుమార్ సూర్యదేవర
సెక్రటరీ-జనరల్, శాసనవ్యవస్థ

39.

## APPs FOR FERTILIZERS

**1734 -** Sarvasri Nallamilli Ramakrishna Reddy, Nadukuditi Eswara Rao, Dr. Valmiki Partha Sarathi:- will the MINISTER FOR AGRICULTURE be pleased to state:

(a) whether the Government has noticed that farmers are facing uncertainity in the supply of fertilizers;

(b) whether the Government has also noticed that farmers are facing hardships due to the newly introduced APPs;

(c) if so, the measures being taken to resolve their grievances?

40.

## OWN BUILDINGS FOR PRIMARY HEALTH CENTRES

**1580 -** Sarvasri K. Murali Mohan, Yeluri Sambasiva Rao, Gorantla Butchaiah Choudary :- will the MINISTER FOR HEALTH, MEDICAL & FAMILY WELFARE be pleased to state:

(a) whether it is a fact that Primary Health Centres (PHCs) do not have own buildings in the State;

(b) if so, the details of PHCs functioning in rental buildings;

(c) whether it is a fact that some PHC buildings are in a dilapidated condition and the steps being taken for their reconstruction and provision of own buildings to all PHCs?

Amaravati
18.08.2026

**PRASANNA KUMAR SURYADEVARA**
Secretary-General to Legislature

Printed by the Commissioner of Printing, at A. P. Legislative Assembly Printing Press, Amaravati